# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల

గురువారం | 2 | ఏప్రిల్ | 2026 | పేజీలు 13 | www.manamepaper.com




## సింగరేణి కోల్ టార్గెట్ మిస్

- 72 మి ట లక్ష్యం.. సాధించింది 57.88 మి ట
- వార్షిక లక్ష్యం తగ్గించిన కానరాని పలితం
- ప్రతికూల పరిస్థితులే కారణం

కాసిపేట, ఏప్రిల్ 1 (మనంన్యూస్) : వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్య సాధనలో సింగరేణి వెనుకబడింది. ఏటా తన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచుకుంటూన్నప్పటికీ అధికారులు, కార్మిక సంఘాలు, కార్మికుల సమిష్టి శ్రమతో ఫలితాలను ఇవ్వలేక పోతున్నది. కంపెనీ విస్తరణలో బాగంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ కొత్త ఆలోచనలతో, సరికొత్త రికార్డ్ లను సొంతం చేసుకుంటున్న కంపెనీ ఈ ఏడాది కోల్ టార్గెట్ మిస్ కావడం తో యాజమాన్యం ఆత్మ పరిశీలనలో పడింది. 2025 ఏప్రిల్ 2026 మార్చి ఉత్పత్తి ఏడాదికి కంపనీ మొదట 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి తీయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అనుభవంలో అతి వర్షాలు, కంపెనీ లో అధికారుల బదిలీలు, రాష్ట్రంలో ఎన్నికలు, తెలంగాణ ప్రజలు గొప్పగా జరుపుకునే సమ్మక్క సారలక్క జాతర, కార్మికుల గైరాజర్, చివరి మూడు నెలలు అదనపు ఉత్పత్తి కోసం కార్మికులకు ప్రత్యేక..

- మిగతా 2లో..

## నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం
- చొప్పదండి నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేసాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, ఏప్రిల్ 01, ( మనం న్యూస్ ) :** చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అర్కుటి భూధమ్మ, ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్,కనుకుంట్ల మైహిత రాజశేఖర్ గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గంలో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కురిక్యాల గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 208 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 94 మంది లబ్ధిదారులు సొంత ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేశారని, రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో..

- మిగతా 2లో..



## పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం

- యుద్ధ ప్రాతిపాదికన అధికారులు అంచనాలు సిద్ధం చేయాలి
- జగిత్యాల జిల్లాలో వడగళ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మంత్రి అడ్లూరి

గొల్లపల్లి ఏప్రిల్ 1(మనం న్యూస్) : ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు యుద్ధ ప్రాతిపాదికన అంచనాలు తయారు చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమరాజు పల్లి గ్రామంలో ఆకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంత్రి లక్ష్మణ్ కుమార్ వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఆకాల వర్షాలకు జగిత్యాల జిల్లాలో 6160 ఎకరాల్లో మామిడి పంట, 1029 ఎకరాల్లో వరి, 1520 ఎకరాల్లో మొక్కజొన్న, 581 ఎకరాల్లో నువ్వు పంటలు దెబ్బ తిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారని మంత్రి తెలిపారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉ ందని మంత్రి తెలిపారు. పెట్టుబడులు పూర్తయి పంట చేతికి వచ్చే సమయంలో ఇలా నష్టపోవడం చాలా బాధాకరమని మంత్రి అన్నారు. అధికారులు నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం వచ్చే విధంగా అంచనాలు రూపొందించి నివేదికను పంపించాలని మంత్రి ఆదేశించారు.

## పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు

- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- మార్క్‌ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 1(మనం ప్రతినిధి):** పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని మార్క్ ఫెడ్ అధికారులను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పొద్దుతిరుగుడు పంట కొనుగోలుపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మార్క్ ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో పొద్దుతిరుగుడు పంట 1,700 ఎకరాల్లో సాగు చేశారని వెల్లడించారు. ఈ పంట కొనుగోలుకు మార్క్ ఫెడ్ ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

2లో..

# దశలవారీగా గొల్లపల్లి మండల కేంద్ర సమస్యల పరిష్కారం

**- గొల్లపల్లి నల్లగుట్టలో నూతన రేషన్ స్టాక్ పాయింట్ ప్రారంభించిన మంత్రి అడ్లూరి**



గొల్లపల్లి ఏప్రిల్ 1 (మనం న్యూస్) : గొల్లపల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం గొల్లపల్లి మండల కేంద్రంలోని నల్లగుట్ట ప్రజల సౌకర్యం కోసం నూతన రేషన్ స్టాక్ పాయింట్ ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నల్లగుట్టలో నూతన రేషన్ షాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి అన్నారు. త్వరలోనే బయోమెట్రిక్ ద్వారా పూర్తిస్థాయి రేషన్ దుకాణం ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలు సన్న బియ్యం తినాలని ఆలోచనతో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా గొల్లపల్లిలో యువత కోసం నూతన స్టేడియం నిర్మాణం చేస్తామని, స్మశాన వాటిక రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి సర్పంచ్ నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, గొల్లపల్లి తహసిల్దార్ ఎండి మాజీదచ, డిప్యూటీ తాసిల్దార్ సుమన్, గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, శంకర్రావుపేట మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాసేవ సంక్షేమం కోసమే టిఆర్ఎస్ కృషి చేస్తుంది

**-ఎమ్మెల్యే సంజయ్**

**-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గారు పాల్గొని, కోరుట్ల పట్టణం మండలానికి చెందిన 93 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 26,38,000/- (ఇరవై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల రూపాయలు) విలువైన 93 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సమర్థవంతంగా అమలు చేశారని తెలిపారు. ప్రతి కుటుంబం సంక్షేమం కోసం కేసీఆర్ గారు తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయని అన్నారు. ఆ పది సంవత్సరాల వైభవాన్ని గుర్తుచేసుకుంటూ, అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

మొదటి పేజీ తరువాయి

నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి మా సొంతింటి కలలను సాకారం చేసిన ఎమ్మెల్యే సత్యం కు అర్కుటి భూధమ్మ,ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్,కనుకుంట్ల మైహిత రాజశేఖర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంబటి రజిత, ఎండిఓ దమ్మని రాము, స్థానిక సర్పంచ్ కడారి హారిక కనకయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి, బీర్ల ఆనందం, చిందం ఆంజనేయులు, మేర్గ కొండయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, అర్కుటి లింగయ్య, రాగుల సుధాకర్, మేర్గ శ్రీనివాస్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కోల్ టార్గెట్ మిస్

మొదటి పేజీ తరువాయి

ప్రోత్సాహక ఇన్సెంటివ్ ప్రకటించక పోవడం, ఇతరత్ర కారణాల వలన 72 మి ట నుండి 60 మి ట లకు యాజమాన్యం కుదించింది. అయినా ప్రతికూల పరిస్థితుల్లో తగ్గించిన లక్ష్యం సైతం సాధించక పోవడం, కేవలం 57.88 మి ట బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఈ విషయం యాజమాన్యం అధికారికంగా ప్రకటించక పోవడం గమనించాలి. యిది యాజమాన్యాన్ని, ప్రభుత్వాన్ని ఆలోచనలో పడేసింది. కార్మికుల్లో చర్చగా మారింది.

**బొగ్గు లక్ష్య సాధనలో ఒడిదుడుకులు**

సింగరేణి కాలరీస్ కంపనీ ఏటా తన వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో ఒడిదుడుకులు ఎదుర్కొంది. లక్ష్యాలు భారీగా నిర్దేశించుకుని వాటి సాధనలో వెనుకబడి పోతున్నది. గ్రాఫ్ ఒక్కసారి పరిశీలిస్తే, 2020-21 ఏడాదికి మొదట 70 మి ట లు లక్ష్యంగా పెట్టుకోగా దానిని 50.05 లక్షల టన్నులకు కుదించి 50.16 మి ట లు సాధించగా, 2021-22 కి 65 మి టన్నులు,2022-23 కు 70 మి ట లకు 67మి ట లు సాధించగా, 2023-24 కు అదే 70 మి ట ల వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం నిర్ణయించగా, గత రికార్డ్ లను అధిగమించి 70.02 మి ట బొగ్గు ఉత్పత్తిని సాధించింది. 2024-25 కు 75 మి ట ల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా 65.90 మి ట లు సాధించింది. 2020 - 21 నుండి 2025- 26 వరకు కేవలం 2023-24 ఏడాదిలో మాత్రమే నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడం గమనార్హం.

**మూత పడుతున్న గనులు, తగ్గుతున్న కార్మికులు**

తెలంగాణ లోని ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలో విస్తరించి ఉన్న సింగరేణి లో ఒక్కపుడు లక్ష పైగా కార్మికులతో వున్న కంపనీ లో బొగ్గు నిల్వలు నిండుకుని మూసివేస్తుంటే, కొత్త గనుల ఏర్పాటు లేక, ప్రస్తుతం సంస్థలో సుమారు 40 వేల మంది కార్మికులు మాత్రమే ఉన్న కంపనీ లో, ఏటా మార్కెట్ డిమాండ్ మేరకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల పెంపు, వాటి సాధన కష్టతరంగా మారిందని సీనియర్ కార్మికులు అంటున్నారు. భారి లక్ష్యాలు నిర్దేశించుకోవడం, మధ్యలో తగ్గించడం, దాన్ని సాధించలేక చతికిలా పడడం జరుగుతున్నదని వారంటున్నారు. ప్రభుత్వాలు మారినపుడు వారి విధానాలు మారి. సంస్థ పై గుదిబండగా మారుతున్నదని, ప్రభుత్వాల నిర్ణయాలు,అతి రాజకీయ ప్రమేయం, ఆర్థిక దుబారా, కంపనీ అధికారుల పై ఒత్తిళ్లు, సంస్థ పురోగతి నిర్ణయాలకు అడ్డంకులుగా ఉంటున్నాయని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పరిస్థితుల్లో 2026-27 పక్కా ప్రణాళికలతో బొగ్గు లక్ష్యాలను పెట్టుకుని వాటి సాధనకు ఏప్రిల్ మాసం నుండే మొదలు పెట్టాలని కార్మికులు సూచనలు చేస్తున్నారు.

# పొద్దుతిరుగుడు సేకరణకు అన్ని ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

కొనుగోలు కోసం కావాల్సిన సామాగ్రి, వేయింగ్ యంత్రాలు అన్ని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్వింటాల్ పొద్దుతిరుగుడుకు రూ.7721 మద్దతు ధర ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రైతులు దీర్ఘకాలం పాటు ఆదాయం వచ్చే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. దీంతో అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని తెలిపారు. సన్న వడ్లు పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మద్దతు ధర, బోనస్ ఇతర లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మార్క్ ఫెడ్ డీఎం హబీబ్, సహకార శాఖ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రామాజీపేటలో ఘనంగా హిందూ సమ్మేళనం



రాయికల్, ఏప్రిల్ 1(మనం న్యూస్ ) : రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో మంగళవారం రాత్రి హిందూ సమ్మేళనం సమితి ఆధ్వర్యంలో భక్తి, ఆధ్యాత్మికత, దేశభక్తి త్రివేణి సంగమంలా ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించబడింది. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామిజీ (శ్రీ సత్యానంద ఆశ్రమం) పాల్గొని తన అనుగ్రహ భాషణంతో భక్తులను ఆధ్యాత్మికంగా చైతన్యపరిచారు. సనాతన ధర్మంపై జరుగుతున్న దాడులు, మతమార్పిడి ప్రయత్నాలు, వివిధ రకాల జిహాద్‌ల ద్వారా హిందూ సమాజాన్ని దెబ్బతీయాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో నివసించే ప్రతి ఒక్కరూ "వందే మాతరం", "భారత్ మాతాకీ జయ్" అని గర్వంగా పలకాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆర్ఎస్ఎస్ జగిత్యాల జిల్లా కార్యవహ నాగరాజు మాట్లాడుతూ దేశభక్తి ప్రతి వ్యక్తిలో ఉండాల్సిన అత్యవసర గుణమని, దేశం కోసం త్యాగం చేసిన వీరుల చరిత్రను చదవాలని సూచించారు. హిందువుల, సనాతన ధర్మ పరిరక్షణే ధ్యేయంగా డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవార్ 1925 లో ఆర్.ఎస్.ఎస్ అనే సంఘాన్ని ప్రారంభించి శాఖా మాధ్యమంగా జాతీయ భావాలు కలిగిన వ్యక్తి నిర్మాణం చేస్తుందని, సంఘ వందేళ్ళ సందర్భంగా హిందువులందరూ హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, భజనలు, గోపూజలు నిర్వహించబడ్డాయి. గోపూజ యొక్క ప్రాముఖ్యతను వివరించి, దాని ద్వారా లభించే ఆధ్యాత్మిక ఫలితాలను విశదీకరించారు. ఈ కార్యక్రమాలు భక్తుల్లో అపారమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. స్వామిజీ ని గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద నుండి మహిళలు, గ్రామ పెద్దలు, హనుమాన్ దీక్ష స్వాములు మంగళహారతులతో ఘనంగా స్వాగతించారు. అనంతరం శ్రీ రామాలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామిజీ తన సందేశంలో తల్లిదండ్రులే ప్రత్యక్ష దైవమని, వారిని గౌరవించడం ద్వారా సమాజంలో విలువలు నిలుస్తాయని తెలిపారు. సనాతన ధర్మం శాశ్వతమైందని, ప్రపంచంలో లోకా సమస్తా సుఖినోభవంతు, సర్వేజనా సుఖినసంతు అని ఆచరణాత్మకత కేవలం సనాతన ధర్మంలోనే ఉన్నదని అన్నారు. ధర్మాన్ని కాపాడటం ప్రతి హిందువు బాధ్యత అని, కులాలకతీతంగా, రాజకీయాలకు అతీతంగా ధర్మాన్ని రక్షించేవారికే ఓట్లు వేయాలని, హిందువులందరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూసమ్మేళన సమితి అధ్యక్షులు అయిలేని రాజరెడ్డి, ప్రధానకార్యదర్శి గుర్రు గోనే మల్లారెడ్డి, కోశాధికారి దుగ్యాల రమాపతి రావు, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామియాదవ్, గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, శ్రీరామాలయ చైర్మన్ కోల రాజు, హరీష్ రావు, లక్ష్మణరావు, గుజ్జుల మోహనరెడ్డి, గంగారెడ్డి, వాసరి స్రవంతి, ఇద్దం మల్లవ్వ, కుందూరి లావణ్య, లక్ష్మీ, కొంగరి సాయి కృష్ణ, హనుమాన్ దీక్ష స్వాములు, ఇద్దం తిరుపతి రెడ్డి, పల్లి కొండ రవి కిరణ్, అనుమల్ల సత్యనారాయణ, రేవంత్, నాగరాజు, ప్రవీణ్, మహేష్, మల్లయ్య, మల్లారెడ్డి, రాజేందర్, సురేష్, రమేష్, శంకర్, శేఖర్, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు



మంథని ఏప్రిల్01 (మనం న్యూస్) మంథని మండలంలోని అక్కేపల్లి గ్రామానికి చెందిన సిద్ధం జ్యోతిర్మయికి రూ. 2.50 లక్షల ఎల్ఓసి మంజూరైయింది. జ్యోతిర్మయి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కొరకు రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబును కోరగా ఆయన వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఖర్చుల కోసం రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓసి ని మంత్రి శ్రీధర్ బాబు సహాయకులు హైదరాబాదులోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

# పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధిని సన్మానించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్



మంథని ఏప్రిల్01 (మనం న్యూస్) పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన సేగ్గం రాజేష్ ను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ శాలువులతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్,మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి, ఇందారపు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా కమిటీ ఎన్నిక

**జిల్లా అధ్యక్షులుగా పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శిగా తూండ్ల రాజయ్య**




పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 01 (మనం న్యూస్) : తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన జిల్లా కార్యవర్గాన్ని అధ్యక్షులుగా పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శిగా తూండ్ల రాజయ్యల ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్యలు మాట్లాడుతూ టీపీసీసీ సాంస్కృతిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గౌరవ అధ్యక్షులుగా బుర్రగడ్డ రవి, ఉపాధ్యక్షుడిగా పోలివేణి శ్రీనివాస్, కోశాధికారిగా దాసరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పూసాల రమణాచారి, ముఖ్య సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, సహాయక కార్యదర్శి బియ్యన్న తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కమేర పద్మ , ప్రధాన కార్యదర్శి కోండ్ర సునీత, కార్యవర్గ సభ్యులుగా కన్నూరి రాజయ్య, తాండ్ర మహేష్, భర్ల తిరుపతిలను ఎన్నుకున్నామని తెలిపారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు.

తమ ఆటపాటలతో, కాంగ్రెస్ ప్రభుత్వం చేపదుతున్నా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోతామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణరావు, టీపీసీసీ సాంస్కృతిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి



మంథని ఏప్రిల్01 (మనం న్యూస్) : కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను నిరసిస్తూ సిఐటియు,ఇతర కార్మిక సంఘాలు ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా బుధవారం మంథనిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లే కార్డులు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మంద బలంతో పార్లమెంట్లో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుందన్నారు. లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులు బానిసత్వంలోకి నెట్టి వేయబడతారన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చి,కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమింప చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ లపై అసెంబ్లీ చర్చించి లేబర్ కోడ్ లను రాష్ట్రంలో అమలు చేయమని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు.లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా సంఘాలు,మేధావులు, అభ్యుదయవాదులు, గళం విప్పాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేష్,సింగారపు గట్టయ్య,రాజయ్య, పోచమ్మ,దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి



మంథని ఏప్రిల్01 (మనం న్యూస్) మంథని ప్రభుత్వ ఆసుపత్రికి అధిక సంఖ్యలో పేద ప్రజలు వస్తారని వారికి వైద్యులు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించాలని మంథని మున్సిపల్ చైర్మన్ వడ్నాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మంథని మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రికి వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ హాస్పిటల్ కి అధిక సంఖ్యలో పేద ప్రజలు వస్తారని వారికీ అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం మన భాద్యత అని తెలిపారు. కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,పాలకవర్గ సభ్యులుమారుపాక నిహారిక,ఎల్లంకి వంశీధర్,కాంగ్రెస్ నాయకులు వేముల సమ్మయ్య పాల్గొన్నారు.

## కౌన్సిలర్ పోతరవేని శ్రీలత–క్రాంతికి ముదిరాజ్ కులస్థుల ఆత్మీయ సన్మానం



మంథని ఏప్రిల్01 (మనం న్యూస్) : ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సింహం గుర్తు మీద పోటీ చేసి అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్ అభ్యర్థుల మీద ఒంటరి పోరాటం చేసి పెద్దపల్లి జిల్లాలోనే రికార్డ్ స్థాయిలో అత్యంత భారీ మెజారిటీ గెలుపొందిన పోతరవేని శ్రీలత–క్రాంతిని బుధవారం బోయిన్ పేటకు చెందిన ముదిరాజ్ కుల పెద్దమనిషుల సమక్షంలో శాలువువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగాపోతరవేని శ్రీలత–క్రాంతి మాట్లాడుతూ బోయిన్ పేట అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తామని,ఇంతటి ఘన విజయాన్ని అందించిన బోయిన్ పేట 6వ వార్డుప్రజలకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పేట ముదిరాజ్ కుల పెద్దమనుషులు, మహిళలు,ముదిరాజ్ యువత,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడితే సహించేది లేదు



జమ్మికుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు పేర్కొన్నారు. జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో బుధవారం అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇంటింటా చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం అర్పిల బాధ్యత అని అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని తమ దృష్టికి కాని, ఏసీబీ అధికారులకు కాని సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఎం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటికి సిపిఐ



కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు సిపిఐ కార్యక్రమంకరపత్రం విడుదల సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం సుతారి రాములు దేశంలోని రాష్ట్రంలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటికి గడపగడపకు సిపిఐ కార్య క్రమాలలో ముందుకు వెళ్తున్నాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం సుతారి రాములు తెలిపారు. బుధవారం రోజున జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భవన్ లో ఇంటింటికి సిపిఐ సామూహిక నిధి సేకరణ కార్యక్రమం కరపత్రమును విడుదల చేసిన అనంతరం నేతలు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల ఒకటి నుండి పది వరకు జరిగే సిపిఐ కార్యక్రమం ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు గెలుపు ఓటమితో పని లేకుండా పనిచేస్తున్న సిపిఐ పార్టీ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ప్రజలను కోరారు అమెరికా ఇరాన్ పై యుద్ధం కారణంగా పెంచిన గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూనెలు పప్పులు ఉల్లిగడ్డలు ఇతర తినే వస్తువులు సరఫరా చేయాలన్నారు అలాగే గత అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని చేయూత పథకం కింద అర్హులైన వారందరికీ ఆసరా పెన్షన్లు పెంచి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం, ఎన్నం రాధా, ఎండి మౌలానా, మొయినుద్దీన్, రాంబాబు సమీర్ బీడీ కార్మికులు హమాలీ కార్మికులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



జమ్మికుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ డిమాండ్ చేశారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు బుధవారం సిఐటియు–ంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కదిరే రమేష్, ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ... కార్మికుల హక్కులను బలహీనం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్సును తక్షణం రద్దు చేయాలన్నారు. లేబర్ కోడ్స్ అమలు ద్వారా భవన నిర్మాణ కార్మికుల మూడు చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్ లో చేర్చడం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకు చెందకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు, సిఎస్సి హెల్త్ ఏజెన్సీ లాంటి సంస్థలకు అప్పగించి వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ గుర్తింపు లేకుండా చేశారని అన్నారు. తెలంగాణలోనే సిఎస్సి హెల్త్ ఏజెన్సీ రూ.50 వేల కోట్లు, రెండు ఇన్సూరెన్స్ సంస్థలకు 443 కోట్లు దారి మళ్లించడం జరిగిందన్నారు. దేశం మొత్తం ఇలాంటి సంస్థలకు అప్పగించడం పెద్ద ఎత్తున జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 1996 కేంద్ర చట్టంను పోషమ్మ కూడపెడితే మైసమ్మ మాయం చేసినట్టుగా సోషల్ సెక్యూరిటీ కోడ్ తయారు చేయడం జరిగిందన్నారు. సెస్ యాక్ట్ ప్రకారం దేశంలో ఎక్కడా ఏలాంటి నిర్మాణం జరిగిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో నిధులు 1% చొప్పున వెల్ఫేర్ బోర్డు జమ అయ్యేదని అన్నారు. ఈ కోడ్ల వల్ల పెద్ద పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు, బిల్డర్లకు, కార్పొరేట్ సంస్థలకు సెస్ నిధులు కట్టవలసిన అవసరం లేదని లేబర్ కోడ్ల స్పష్టంగా తెలుపుతున్నాయని అన్నారు.

దీనివలన వెల్ఫేర్ బోర్డు పూర్తిగా నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వివిధ సంక్షేమ పథకాలు రాకుండా పోయే అవకాశం ఉందన్నారు. ఈ వెల్ఫేర్ బోర్డు సాధన కోసం భవన నిర్మాణ కార్మికులందరూ ఐక్యం చేయడానికి గ్రామ గ్రామాన ఐక్యం చేస్తూ లేబర్ కోడ్స్ రద్దుల కోసం క్షేత్రస్థాయి–ంలో పోరాటం చేస్తున్నామని లేబర్ కోడ్లు రద్దు అయ్యే వరకు అన్ని గ్రామాల నుండి కేంద్ర కార్మిక సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. ప్రమాద భీమా వంటి కనీస అవసరాలు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, జమ్మికుంట నాయకులు ఆనంద్, వావిలాల గ్రామ అధ్యక్షులు రాజయ్య, ఎగిత రమేశ్, బోయినీ సమ్మయ్య, కలకోట రాజు, కలకోట రాజు, కలకోట సమ్మయ్య, పుల్లూరు దేవయ్య, కలకోట కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవ వేడుకలు



ఓదెల ఏప్రిల్ 01 (మనం న్యూస్): ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామంలో శ్రీ. శివ పంచాయతన అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అవాహిత దేవత ఆరాధన, అగ్ని ప్రతిష్ఠ, అవాహిత దేవత ఈవణం, నిత్యపూర్ణహుతి, మంగళహారతి మంత్రపుష్ప మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయంలో కుటుంబ సమేతంగా చండీయాగం, హోమం నిర్వహించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున ఆలయ చైర్మన్, మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 7న మెగా జాబ్ మేళా



జమ్మికుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలోని టిఎస్ కేసి-ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 7న మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. రమేష్, టిఎస్ కేసి సెల్ సమన్వయకర్త కె. ఉమాకిరణ్ లు తెలిపారు. కళాశాల ఆవరణలో బుధవారం జాబ్ మేళా బ్రోచర్ ను ప్రిన్సిపాల్ ప్రొ. బి.రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టూ గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగాన్వేషణలో ఉన్న 18 సంవత్సరాల వయస్సు పైబడిన యువతీ యువకులు, కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో పదవ తరగతి పాసైన వారి నుండి ఇంటర్, డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఐటిఐ, ఎంబీఏ చేసిన వారికి అవకాశాలు ఉన్నాయన్నారు. కంపెనీలలో వివిధ హోదాలకు గల ఉద్యోగాలకు సంబంధించి నిర్వహిస్తున్న ఇంటర్వ్యూలకు యువతీ యువకులు హాజరు కావచ్చని తెలిపారు. ఈ మేళాకు సంబంధించి ఎంపైర్ గ్రూప్, మెడ్ ప్లస్, మెరీనా పేయింట్స్, మహీంద్రా గ్రూప్, విన్సల్, టాటా ఫౌండేషన్ వంటి 13 కంపెనీ ప్రతినిధులు వారికి కావల్సిన సిబ్బందిని నియమించుకోవడానికి వస్తున్నారని తెలిపారు. ఇలాంటి మంచి కంపెనీల్లో ఉద్యోగం చేయాలనుకుంటున్న వారు ఈ మేళాకు హజరై ఉద్యోగావకాశాలు పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్-ప్రిన్సిపల్ డా.ఎస్. ఓదెలుకుమార్, అకాడమిక్ కో -ఆర్డినేటర్ డా.కె రాజేంద్రం, డాక్టర్ కే మాధవి, డాక్టర్ రాజకుమార్ , కిరణ్ కుమార్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం 6వ వార్డులో ప్రజా సమస్యలు తీర్చే కౌన్సిలర్ కార్యాలయం ప్రారంభం

**- కౌన్సిలర్ కార్యాలయాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్**




కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : నా వార్డు ప్రజలను అన్ని విధాలుగా ఏ సమస్య రాకుండా చూసుకోవడానికి చేస్తున్న ప్రయత్నంలో బుధవారం ఆరవ వార్డులో ప్రజల సమస్యలు పరిష్కారం కోసం కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. కోరుట్ల పట్టణంలో మున్సిపల్ విలీన గ్రామమైన ఎఖీన్ పూర్ 6వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి లు కౌన్సిలర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా ఇట్టి కార్యాలయాన్ని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ పాల్గొనగా వారందరికీ స్థానిక వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి శాలువాలతో సన్మానించి మిఠాయిలు తినిపించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కౌన్సిలర్లు రెంజర్ల కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ దుర్గా మెస్ వద్ద కొండగట్టు పాదయాత్రకు వెళుతున్న హనుమాన్ దీక్ష భక్తులకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆంజనేయ స్వామి దీక్ష భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు గత పాతిక సంవత్సరాలుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకున్నామని వివరించారు. ప్రజలు ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, మర్రి నర్సయ్య, కొయ్యల లక్ష్మణ్, ధర్మేందర్, దోమకొండ రమేష్, గన్నారపు వేణు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన



గంగాధర, ఏప్రిల్ 01, ( మనం న్యూస్ ): గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ దాసరి శంకరయ్య ఆధ్వర్యంలో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈజీఎస్ నిధులతో గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి బుధవారం సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ద్యావ బహదూర్ రెడ్డి, కార్యదర్శి మౌనిక, వార్డు సభ్యులు బండ అంజయ్య, బోనాల లావణ్య, న్యాతరి లింగయ్య, గాలి లక్ష్మీదేవి, గాలి వర్షిత, జక్కుల ప్రశాంత్, దూమాల అరుణ, కాంగ్రెస్ నాయకులు కమలాకర్, రామ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మారెడ్డి మొండయ్య గ్రామ ప్రజలు ఉన్నారు. రంగరావుపల్లి గ్రామానికి సీసీ రోడ్డు పనులకు అడగగానే నిధులు కేటాయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు సర్పంచ్, గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధికి సహకరించడం లేదని సమావేశాన్ని బయట చేసిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు

కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సమావేశాన్ని బహిష్కరిస్తూ సమావేశం నుండి బయటకు వచ్చిన టిఆర్ఎస్ కౌన్సిలర్లు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా వ్యవహరిస్తున్నదని అన్నారు రెండు సంవత్సరాల నుండి పట్టణంలోని అన్ని వార్డులో కనీస సౌకర్యాలను కూడా మెరుగుపరచకుండా ఇప్పుడు ప్రజా పాలన అంటూ హడావిడి చేస్తున్నారని మండిపడ్డారు అధికారులకు పన్నుల వసూలు పై ఉన్న శ్రద్ధ సౌకర్యాలను నిరుపరచడంలో లేదని ఎద్దేవా చేశారు పేదవారిపై ఒక రకంగా పెద్దవారిపై ఒకరకంగా వ్యవహరిస్తున్నారన్నారు పేదవారు పన్ను చెల్లించకుండా వారి కరెంటు మరియు భగీరథ నల్ల కలెక్షన్లు తొలగించారన్నారు ఇప్పుడు ప్రజాపాలనాన్ని వార్డుల్లో ఏం సాధించారని కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు ప్రభుత్వం ప్రకటనలు మాత్రమే గొప్పదని కానీ ఆచరణ మాత్రం శూన్యమని ఇప్పటికైనా అధికారులు యంత్రాంగం ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించినప్పుడే నిజమైన ప్రజాపాలన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వషి, హఫీజ్ బాబా, ఎం.డి మోసిన్, కొక్కెర మహేష్, పుట్ట సురేందర్, నాయకులు ఎలుగూరి కిరణ్, జాల వినోద్, టేకుల నరేష్, ఎం. డి. ఆర్బాస్ తదితరులు పాల్గొన్నారు.



# బరిగేలపల్లేలో సాగునీరు అందక ఎండిన వరిపంట పొలాలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు



చిగురుమామిడి: ఏప్రిల్ 1 (మనం న్యూస్) చిగురుమామిడి మండలంలో సాగునీరు అందక వందలాది ఎకరాల పంట పొలాలు ఎండుతున్నాయని బాధిత రైతులను పట్టించుకునే నాధుడే లేడని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు .బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామ పరిధిలోని బరిగెలపల్లెలో విద్యుత్ కోతలతో పాటు,సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలను బాధిత రైతులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించారు.పంటలు ఎండిపోయిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మామిడి అంజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు మంజూరు చేసిన కోట్లాది రూపాయలు కేవలం అంకెలతో,కాగితాలకే పరిమితమయ్యాయి అని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మాజీఎమ్మెల్యే సతీష్ కుమార్ రైతుల సమస్యను చూసి చలించిపోయి గౌరవెల్లి ప్రాజెక్టును 90శాతం పూర్తి చేసి కొంత ప్రాంతానికి సాగునీరు అందించి రైతులను ఆదుకుందన్నారు.ప్రాజెక్టు పూర్తి చేయకుండా కాంగ్రెస్ నాయకులతో కేసులు వేయించి అడ్డుకున్నారని మండిపడ్డారు.వరి,మొక్కజొన్న పంటలు సాగునీరందక ఎండిపోతున్న కనీసం మంత్రి పొన్నం ప్రభాకర్,కాంగ్రెస్ నాయకులు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు.గ్రామాల్లో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు ఎండిన వరి,మొక్కజొన్న పంటలు కనిపించడం లేదని అంజయ్య ప్రశ్నించారు.మొంతా తుఫాన్ తో కారణంగా పెద్ద ఎత్తున రైతులు తీవ్రంగా నష్టపోయారని వారికి ఎకరాకు 50వేలు ఇచ్చి ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలుమార్లు కోరిన రూపాయి బిళ్ళ ఇవ్వలేదని మండిపడ్డారు.2లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ రైతులను దగా చేసిందన్నారు.

రైతు భరోసా వేయకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులపాలు చేస్తుందన్నారు.ఇప్పటికైనా ఎండిపోయిన పంటలకు ఎకరాకు 50వేల రూపాయల పరిహారం అందజేసి ఆదుకోవాలని, వెంటనే సాగునీరు అందించేలా కాలువలు పూర్తి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సన్నీళ్ల కవిత వెంకటేష్,ఉప సర్పంచ్ వడ్లకొండ నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు మంద శ్రీనివాస్,రైతులు బరిగెల సంపత్ (దుబ్బుల),కూన సురేష్,పెసరి స్వామి,బరిగెల సదానందం,బరిగెల స్వామి, బరిగెల శ్రీకాంత్, పెసరి సదానందం,బరిగేల లక్ష్మణ్,అన్నవేని మల్లయ్య, బరిగెల మహేష్, బరిగెల వెంకయ్య,పెసరు నర్సయ్య, బరిగెల తిరుపతి, బరిగెల సది, బరిగెల సాయికిరణ్, కొలిపాక శ్రీను,చన్నవేని సతీష్, పెసరు కుమార్, బరిగెల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో సొంతింటి కల నెరవేరిన వేళ..




చిగురుమామిడి: ఏప్రిల్ 1 (మనం న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్లలో కొత్త వెలుగులు నింపాయని,ఎన్నో ఏళ్ల సొంతింటి కల నిజం కావడంతో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లే గ్రామంలో ప్రజా ప్రభుత్వంలో భాగంగా ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు బరిగెల మమత రాజుల గృహప్రవేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ గృహప్రవేశం కార్యక్రమానికి హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ కొన్నేళ్ళుగా పూరిగుడిసెల్లో,అద్దెఇళ్లలో నివసించిన వారు ఇప్పుడు శాశ్వత ఇందిరమ్మ ఇళ్లలోకి ప్రవేశిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎలాంటి అవినీతి అక్రమాలు లేకుండా పార్టీలకతీతంగా పేదలను గుర్తించి 5లక్షలు రూపాయలు విడుదలవారీగా మంజూరు వస్తున్నట్లు చెప్పారు.పేదలకు డబల్ బెడ్ రూములు ఇస్తామని హామీలు ఇచ్చి 15ఏండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పేదప్రజలను మోసం చేసిందన్నారు.ఇందిరమ్మ లబ్ధిదారులు త్వరితగిన నిర్మాణం పూర్తి చేసుకోవాలని వారు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న సొంతింటి కల తీరడంతో,తమ కష్టాలు తీరాయని,గౌరవప్రదమైన జీవితం గడపడానికి ఈ ఇళ్లు ఎంతో సహాయ పడుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ గునుకుల మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజ్ కుమార్,ఇందుర్తి సర్పంచ్ చింతపుల నరేందర్,ఓగులాపూర్ సర్పంచ్ గడ్డం రమాదేవి శ్రీనివాస్ రెడ్డి,హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి,గ్రామపంచాయతీ కార్యదర్శి బండారి అరుణ్ కుమార్,ఉపసర్పంచ్ గునుకుల లతఅశోక్ రెడ్డి,డిసీసి జిల్లా సభ్యుడు చిట్టుమల్ల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పూదరి వేణు గౌడ్,చిట్యాల బాల్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కూన బాలయ్య,డైరెక్టర్లు బోడిగ పరుశరాములు,ఎండి కుతుబుద్దిన్,కాంగ్రెస్ నాయకులు వెన్నం రాజిరెడ్డి,కూనచ్చుల మహేందర్ ముదిరాజ్ ,వార్డు సభ్యులు బరిగేల మోహన్,కూన రాజయ్య,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డబ్బా గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 01 (మనం న్యూస్): ప్రభుత్వ లక్ష్యం ప్రకారం గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2 లో పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పుప్పాల లక్ష్మీ మహేష్, ఉప సర్పంచ్ మహేష్ మరియు ఇతర అధికారులు లబ్ధిదారులకు కోడిగుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. అనంతరం చిన్నారుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు వారికి బరువు, ఎత్తు మరియు జబ్బ కొలతలను పరీక్షించారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, పంచాయతీ కార్యదర్శి రాపల్లి రవళి, ఏఎన్ఎం రాజమణి, అంగన్‌వాడీ టీచర్ సుందరగిరి గంగామణి పాల్గొన్నారు. అలాగే ఆశా కార్యకర్తలు వడ్డేపల్లి రజిత, బక్కూరి జ్యోతి, సీఆర్పీ చామంతి, ఆయమ్మ గుండు శ్యామల మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : కోరుట్ల పట్టణ 17వ వార్డు గంగంపేట కు చెందిన మంద జ్యోతి కి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని బుధవారం గృహప్రవేశం చేపట్టగా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్యతరగతి ప్రజల కల సహకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడి పెద్దపెద్ద భవంతులు కట్టుకున్నారు తప్ప పేద ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించలేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ప్రతి పేదవారి కి సొంత ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్రంలో ప్రతి మహిళకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద మధ్యతరగతి ప్రజల కోసం అను నిత్యం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రోసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ స్థానిక వార్డు కౌన్సిలర్ సోగ్రాబి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో సాగుతూ మంచి పేరు తీసుకురావాలి

**- మనాలి రాజ్ ఠాగూర్**

యైటింక్లయిన్ కాలనీ,మనం న్యూస్ ఏప్రిల్ 1 : విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లతో క్రమశిక్షణతో ముందుకు సాగి మంచి పేరు సాధిస్తే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు సంతోషంగా ఉంటారని రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి రాజ్ ఠాగూర్ అన్నారు. బుధవారం స్థానిక సీఆర్ క్లబ్ లో స్పందన పాఠశాల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. పిల్లలు మొబైల్ కి దూరంగా ఉండి మంచి అలవాట్లని విద్యార్థి దశ నుండి నేర్చుకుంటే క్రమశిక్షణతో తను అనుకున్న లక్ష్యం చేరు అవుతారని అన్నారు. చదువుతోపాటు కంప్యూటర్స్, క్లాసికల్ డాన్స్, క్రీడలు, యోగా, కరాటే, కర్ర సాము లాంటి పిల్లలకు నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా యూకేజీ చదువుతున్న చిన్నారులకు అలాగే ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇన్స్పైర్ అవార్డ్స్ స్పందన పాఠశాల చెందిన ఆరో తరగతి విద్యార్థిని సమన్విత వారి తల్లిదండ్రులను 10వేల రూపాయల చెక్కుతో ఘనంగా సన్మానించారు. అలాగే ఐఐటి, ఒలంపాడ్ పరీక్షల్లో వివిధ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



కార్యక్రమం అనంతరం పోషకులకు, పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం విశేషం. పాఠశాల అంతర్గత పోటీలలో ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఠాగూర్ గ్రూప్ కు అతిథులు ట్రోఫీ ప్రధానం చేశారు. బాయ్స్ ఛాంపియన్ ఏ. వినయ్, గర్ల్స్ ఛాంపియన్ బి సహస్ర ప్రత్యేక బహుమతులను అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ రావు, 14వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, 18వ డివిజన్ కార్పొరేటర్ దేవునిపల్లి చక్రపాణి, 17వ డివిజన్ కార్పొరేటర్ అనుమ స్వరూప రాములు, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, నాయకులు మార్కరాజు, సంపత్, సురేందర్, సుధారాణి ఉపాధ్యాయులు వనిత, సునీత, రిజ్వానా, సురేజా, వాసవి, మాధవి, ఉమా, జ్యోతి శ్రీ, హరిత, పిఇటి సాయి వర్షిని తదితరులు పాల్గొన్నారు.





# వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన బడ్జెట్ సమావేశం

**- హాజరైన జిల్లా కలెక్టర్ గారిమ అగ్రవాల్**




వేములవాడ ఏప్రిల్ 1(మనం న్యూస్):వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల మున్సిపల్ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ మొత్తం బడ్జెట్ లో 1/3 శాతం విలీన గ్రామాలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి వినియోగించాలని తెలిపారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవనాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని సూచించారు. నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ద విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఏమైనా మరమ్మత్తు ఉంటే చేయించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

**బడ్జెట్ సారాంశం :** మున్సిపల్ స్వంత నిధుల నుండి అంచనా ఆదాయం రూ. 17.68 కోట్లు..గ్రాంట్ల నుండి వచ్చే అంచనా ఆదాయం రూ. 9.00 కోట్లు

మొత్తం అంచనా ఆదాయం రూ. 26.68 కోట్లు

అంచనా వ్యయం గ్రాంట్లతో సహా రూ. 26.05 కోట్లు

మిగులు అంచనా విలువ రూ. 0.60 కోట్లు

సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికీ చూపు ప్రసాదించిన బ్యాంకు మాజీ ఉద్యోగి



మంథని ఏప్రిల్01 (మనం న్యూస్) : మంథని డివిజన్ కమాన్ పూర్ మండల కేంద్రం చెందిన జంగేపల్లి మల్లయ్య, అలియాస్ బ్యాంకు మల్లయ్య మరణాంతరం కుటుంబ సభ్యులు ఆయన కళ్ళను కమాన్ పూర్ లైన్స్ క్లబ్ వారికి అందజేశారు.కమాన్ పూర్ లయన్స్ క్లబ్,సదాశయ ఫౌండేషన్ పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో నివసించే జంగపల్లి మల్లయ్య(75)మాజీ బ్యాంకు ఉద్యోగి బుధవారం అనారోగ్యం తో మృతిచెందారు. ఇంటి పెద్ద మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇలాంటి దుఃఖ సమయంలో కూడా మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన కుటుంబం.నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి చూపు ప్రసాదించే అవకాశం ఉంటుందని, మల్లయ్య కళ్ళు సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉంటాయని కమాన్ పూర్ లయన్స్ క్లబ్ కోశాధికారి డా: విజయకుమార్ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దీంతోభార్య జంగాపల్లి లక్ష్మి కుమారులు సత్య నారాయణ,విజయ్ కుమార్ కుమార్తెలు వెంకట్ లక్ష్మి-అల్లుడు పోతరాజు సమ్మయ్య మనవళ్లు మనవరాలు రవళి,యశ్వంత్ సాయి,రిషిత, ప్రియతమ్ అంగీకరించారు. బుధవారం సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి,కమాన్ పూర్ మండల అధ్యక్షులు నర్సింహాచారీ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి కార్యదర్శి నల్లవెల్లి శంకర్ ఆధ్వర్యంలో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతుని నేత్రాలను సేకరించారు. అనంతరం వాటిని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్కు తరలించారు.ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులను కమన్ పూర్ లయన్స్ క్లబ్ సభ్యులు,ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు సతీష్,శ్రీను అభినందించారు. పార్థివదేహం వద్ద మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్,కనుక రమేష్,మారెల్లి రాజిరెడ్డి,లగిశెట్టి చంద్రమౌళి,భీష్మాచారి, వెల్లి కవిత, అనంతరాములు, కుటుంబ సభ్యుల సేవాభావాన్ని కొనియాడారు. నేత్రదానం కార్యక్రమంలో పెద్దపల్లి రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తులకు మంచినీటిని అందించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నాం



జమ్మికుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): వేసవికాలం నేపథ్యంలో గ్రామస్తులకు మంచినీటిని అందించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ అన్నారు. జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి గత మూడు రోజులుగా మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు మంచినీటికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి తక్షణ చర్యల్లో భాగంగా బుధవారం మానేరులో బోరు వేయించి గ్రామస్తులకు మంచినీటిని సరఫరా చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ... గత మూడు రోజుల నుండి తమ గ్రామానికి మిషన్ భగీరథ నీరు సరఫరా కావడం నిలిచిపోయిందని అన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో మానేరులోని మంచినీటి బావి సైతం ఎండిపోయినట్లు చెప్పారు. గ్రామ ప్రజల మంచినీటి అవసరాల దృష్ట్యా మానేరులో కొత్తగా బోరు వేసి పాత బావిలో నీరు పోయించి పాత బావి నుంచి గ్రామానికి మంచినీళ్లు సరఫరా చేయడం జరిగిందని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట కవిత లక్ష్మణ్ తో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈదురుగాలికి కుప్పకూలిన మొక్కజొన్నను పంటను
## పరి శీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 01( మనం న్యూస్ ):అకాల వర్షాల వల్ల దెబ్బతిని నేలకొరిగిన మొక్కజొన్న పంటలను మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులు,రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు.మండలంలోని మల్యాల (జగ్గయపల్లి) గ్రామాల్లో ఇటీవల ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షాల వల్ల దెబ్బతిని నేలకొరిగాయి.మొక్కజొన్న పంటలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 40 వేల చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఆరుకాలం చెమటోడ్చి పండించిన పంట నెలకొరగడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని,వారిని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని కోరారు..మాజీ ఎమ్మెల్యే వెంటా మల్యాల గ్రామ సర్పంచ్ భూస సదాశివారెడ్డి,మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్,మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష-అనీల్,ఉప సర్పంచ్ లోనే సదయ్య,మాజీ సర్పంచ్ జక్కె రవీందర్,ఉల్లి సురేందర్ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడేపు శ్రీదేవి-రాజు,మాజీ వైస్ చైర్మన్ కామిడి సంధ్యా వెంకట్ రెడ్డి,జక్కె విష్ణువర్ధన్,శ్రీనివాస రెడ్డి,సాగర్ రెడ్డి,లెక్కల వేణుగోపాల్ రెడ్డి,పిన్నింటి సంపత్ రెడ్డి,మాతంగి హరీష్,కంది రమేష్,కామిడి రామ్ రెడ్డి,కాసర్ల సదా శివ రెడ్డి,రాపర్తి మల్లయ్య,వేల్పుల సంపత్,బొల్లి సతీష్,పెంద్రు రఘుపతి, రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్ద ఎరబాటి రవి,ఒడ్నాల శ్రీనివాస్,మండల యూత్ నాయకులు కుంభం రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ
## భార్యా పిల్లలతో ప్రశాంతంగా గడిపేందుకే..



కథలాపూర్, ఏప్రిల్ 1: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ అనేది ప్రశాంతంగా భార్యా పిల్లలతో గడిపేందుకేనని స్పష్టం చేశారు. అయితే విధి నిర్వహణలో ఉద్యోగి చేసిన విశిష్ట సేవలకు చిరస్మరణీయ గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వర్తించిన ఎక్కల్ దేవి భాస్కర్ బుధవారం పదవీ విరమణ పొందిన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతర శేష జీవితం సుఖశాంతులతో,కుటుంబ సభ్యులతో గడపాలని కాంక్షించారు. ఉద్యోగుల పదవీ విరమణ ఆయా శాఖలకు తీరని లోటుగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన అటెండర్ ఎక్కల్ దేవి భాస్కర్ ను పలువురు శాలువాలతో సన్మానించారు. బహుమతులు అందించారు.

### నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితానికి ఇక విరామం..


కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి గ్రామ సర్పంచ్ నుండి వార్డు సభ్యులు, గ్రామ పెద్దల నుండి చిన్న పిల్లల వరకూ ఎక్కల్ దేవి భాస్కర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.

1986లో తక్కళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో పార్ట్ టైమ్ స్వీపర్ గా నియమితులై నాటి నుండి నేటి వరకూ కోరుట్ల నుండి తక్కళ్ళపల్లి గ్రామానికి సైకిల్ పై 25కిలో మీటర్ల ప్రయాణం అనునిత్యం ఎండా,వాన అనేది లెక్కచేయకుండా రూ. 150 జీతంతో జీవితాన్ని, కుటుంబ భారం మోస్తూ నిస్వార్థం స్వీపర్ గా వినతికెక్కారు. తాను నేర్చుకున్న అక్షర జ్ఞానాన్ని పిల్లలకు ఓనమాలు నేర్పడానికి శ్రమించి తక్కళ్ళపల్లి ఊరు మన్ననలు పొందుతూ తనొక ఉపాధ్యాయుడిగా వెలుగొందాడు. ఊరి పొలిమేర మొదలు స్కూల్ లోకి వచ్చేదాకా ఊర్లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందరి నోళ్లలో భాస్కర్.. భాస్కర్ నామ జపం చేసేలా తపస్విలా మారాడు. నేటికీ నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీతం, జీవితానికి గడిపి ఆఖరికి కేవలం రూ.4వేల జీతంతో పదవి విరమణ పొందారు. నాలుగు దశాబ్దాల నిస్వార్థ ఉద్యోగి సేవాభావానికి రూ. నాలుగు వేల జీతం అందించి పదవీ విరమణోత్సవం నేటితో ఇక ముగిసింది.పదవీ వివరణ పొందిన ఎక్కల్ దేవి భాస్కర్ ఇక తమ ఊరుకు రారని తెలియగానే ఆ ఊరు పెద్దా చిన్నా తేడా లేకుండా దండలు కదిలి వచ్చి ఎక్కల్ దేవి భాస్కర్ పదవి విరమణోత్సవానికి హాజరయ్యారు ఊరుకు భాస్కర్ చేసిన సేవలు మనం చేసుకుంటూ నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితం లో తోడు నీడగా నిలిచిన ప్రభుత్వ పాఠశాల బృందానికి, తక్కళ్ళపెల్లి గ్రామ ప్రజలకుఎక్కల్ దేవి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ రాజగంగారాశీ, గ్రామ ప్రజలతో పాటు పదవీ విరమణ పొందిన ఎక్కల్ దేవి భాస్కర్ తనయుడైన విద్యుత్ సబ్ ఇంజనీర్ హరిప్రసాద్, కుమార్తెలు వాసవి , అనూష తదితరులు పాల్గొన్నారు.

# నేడు హనుమాన్ చిన్న జయంతి

### జయంతి ఉత్సవాలకు ముస్తాబైన కొండగట్టు
### నాలుగు లక్షల మంది స్వామివారిని దర్శించుకోనున్న భక్తులు, దీక్షాపరులు
### భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు







మల్యాల, ఏప్రిల్ 01, ( మనం న్యూస్) : మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న జయంతి ఉత్సవాలకు ఆలయం ముస్తాబయింది. ఏప్రిల్ 1 నుండి 3 వరకు మూడు రోజులపాటు జరిగే చిన్న జయంతి ఉత్సవాలకు ఉన్నత అధికారులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి అంజనా రెడ్డి, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు నాలుగు లక్షల మంది భక్తులు, ఆంజనేయస్వామి దీక్షాపరులు స్వామి వారిని దర్శించుకుంటారని,హాభక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొండపైన బస్టాండ్ ప్రాంతంలో ప్రత్యేక కౌంటర్లు, అలాగే ఆలయం చుట్టూ చలువ పందిళ్ళు, విద్యుత్ దీపాలు, త్రాగునీటి వసతి, వాహనాలకు పార్కింగ్ తో పాటు అన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆలయ నిర్వహణ అధికారి పేర్కొన్నారు.

## వృద్ధులకు అన్న ప్రసాద వితరణ



కరీంనగర్, ఏప్రిల్ 1(మనం న్యూస్ ):వాసవి క్లబ్ ఎం ఆర్ కరీంనగర్ ఆధ్వర్యంలో బుధవారం రోజున వృద్ధులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెంజర్ల రాంప్రసాద్ పద్మ దంపతుల సౌజన్యంతో వారి వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి క్లబ్ ఎమ్మార్ కరీంనగర్ కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంచేసారు., వృద్ధాశ్రమానికి అవసరమైనటువంటి మిక్సర్ గ్రైండర్ కూడ అందించారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిట్టు మల్ల సత్యనారాయణ , కోశాధికారి పైడ రవి , ఎమ్మార్ గౌరవ క్లబ్ సభ్యులు కొడిత్యాల శివానందం , బోనగిరి రామచంద్రం, కేశెట్టి నాగరాజు , వొజ్జల వెంకటేశం మరియు క్లబ్ సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## రామాలయ నిర్మాణానికి భూమి పూజ



జైపూర్,ఏప్రిల్ :1 (మనం న్యూస్) : జైపూర్ మండలం కుందారం హనుమాన్ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నూతన రామాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. బుధవారం భూమి పూజ నిర్వహించి శ్రీకారం చుట్టారు. చెప్యాల మధ-ంమోహన్ రావు 10 గుంటల భూమిని అందించి నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. శ్రీరామనవమి ఉత్సవాల లోగా పనులు పూర్తి చేసి, నూతన ఆలయంలో సీతారాముల కల్యాణం జరిపేలా గ్రామస్తులు సంకల్పించినట్లు తెలిపారు.ఊరంతా సమిష్టిగా పాలుపంచుకుంటున్న ఈ కార్యక్రమం పట్ల స్థానికుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం నింపింది. ఆలయ నిర్మాణానికి అందరూ బాగా స్వాములు కావాలన్న ఉద్దేశంతో విరాళాలు సేకరణ చేపట్టాలని చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాతరాజుపల్లి బీరప్ప పట్నాలు



వేములవాడ,ఏప్రిల్ 1(మనం న్యూస్):గొల్ల కురుమ కులస్తుల ఆధ్వర్యంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప పట్నాలు అద్భుతంగా నిర్వహిస్తున్న కులస్తులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు వారి కుల దైవం ఆశీర్వాదంతో పాడిపంటలు వర్షాలు సకాలంలో కురిసేలా దీవించి అందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నామని అన్నారు వారి వెంట కురుమ సంఘం సబ్యులు మేకల చిన్నయ, శ్రీనివాస్ రఘుపతి, గుడిసె మనోజ్, వినోద్ మహేందర్, బిజెపి నాయకులు పిన్నింటి హనుమాన్లు, మహంకాళి శ్రీను,రేగుల రాజకుమార్, జవ్వాజి రాజశేఖర్, బిల్లా కృష్ణ,యశ్వంత్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


## డీఈఓగా భాస్కర్ బాధ్యతలు స్వీకారం




వేములవాడ ఏప్రిల్ 1(మనం న్యూస్):వేములవాడలోని దక్షిణ కాశిగా పేరుగాంచిన తెలంగాణ అతిపెద్ద దేవాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈఓగా శ్రీ భాస్కర్ ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి శారీరక వ్యాయామం తప్పనిసరి

హుజురాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ప్రతి ఒక్కరూ తమ జీవన శైలిలో వ్యాయామం అలవాటు చేసుకోవాలని హుజురాబాద్ పట్టణ సిఐ కరుణాకర్ అన్నారు. హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ జిమ్ ను బుధవారం సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటి జీవన విధానంలో శారీరక వ్యాయామం రోజుకు ఒక గంట సమయం చేయాలని అన్నారు. వ్యాయామంతో శారీరకంగా ఫిట్టు గా ఉ ఒడడంతో పాటు మానసిక ఆందోళనలు కూడా దూరం అవుతాయని అన్నారు. వ్యాయామం చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిమ్ యజమాని దాసరి రవి, పదారి కొమురయ్య, దాసరి రాజమౌళితో పాటు పట్టణ యువకులు పాల్గొన్నారు.



## సర్పంచి ఎండి ఇబ్రహీం పర్యవేక్షణలో పరిశుభ్రంగా మారుతున్న నెన్నెల

నెన్నెల, ఏప్రిల్ 01మనం న్యూస్):నెన్నెల మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించబడుతున్నాయి. ముఖ్యంగా గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ శానిటేషన్ పనులను విస్తృతంగా చేపట్టారు. గ్రామ సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం గారి నాయకత్వంలో చెత్త తొలగింపు, కాలువల శుభ్రపరచడం, వీధి దీపాల అమరిక, చెట్లకు నీరు పోయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కీసరి సంతోష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ మరియు పంచాయతీ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం గారు మాట్లాడుతూ, నెన్నెల గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో, ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని తెలిపారు. రాబోయే రోజుల్లో నెన్నెలను ఆదర్శ గ్రామంగా నిలపడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.







## డంపింగ్ యార్డు రద్దు చేయాల్సిందే..

**- ఈనెల 3న హుజూరాబాద్ పట్టణ బంద్ కు పిలుపునిస్తున్నాం**

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



హుజురాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): హుజురాబాద్ సమీపంలోని సిర్సపల్లి లో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు వెస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టు వల్ల పరిసరాల్లోని 20 నుంచి 30 కిలోమీటర్ల దూరం వరకు విష వాయువులు ప్రభలి గాలి, నీరు, ఆహారం కలుషితమై శ్వాసకోస వ్యాధులు, క్యాన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని తద్వారా ఈ ప్రాంతంలో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. హుజురాబాద్ సమీపంలో ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 3న హుజురాబాద్ బంద్ కు పిలుపునిస్తున్నట్లు చెప్పారు. ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వం తీసుకున్న డంపింగ్ యార్డు నిర్మాణం చేపట్టినట్లయితే ఈ ప్రాంతంలోని 20 కిలోమీటర్ల దూరం వరకు గాలి, నీరు, పంటలు కాలుష్యమై మనుషులతో పాటు వృక్ష, జంతు సంపద నసిస్తుందని అన్నారు. ఆవులు, గేదెలు పాలు త్రాగడం, మేకలు, గొర్రెల మాంసం తినడం, కూరగాయలు. ఆకు కూరలు తినడంతో అనేక రకాల వ్యాధులు సోకి మనుషులు, పశు, వృక్ష సంపద నాశనం అవుతుందన్నారు. పాడి పంటలతో వర్ధిల్లుతున్న ఈ ప్రాంతంలోని ప్రజలు వలస వెళ్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. 10 రోజులుగా అఖిలపక్షం ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ప్రజలు నిరసన దీక్షలు చేపట్టినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో దారుణమన్నారు. గురువారం ఉదయం డంపింగ్ ఏర్పాటు చేయనున్న స్థలాన్ని పరిశీలించి తదుపరి కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు. ప్రభుత్వం డంపింగ్ యార్డు రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. 3న తలపెట్టిన పట్టణ బంద్ కు అన్ని వర్గాల ప్రజలంతా సహకరించాలని కోరారు.

## జేఏసి ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో కార్మికుల నిరసన

**- లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్**



కాసిపేట, ఏప్రిల్ 1(మనంన్యూస్)కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలనే ప్రధాన డిమాండ్ తో, కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో బుధవారం కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా కాసిపేట 1, 2వ గనులపై కార్మికులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతోందని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్స్ అనేవి కార్మికులపై దాడి చేయడానికి రూపొందించిన కార్మిక వ్యతిరేక చట్టాలని ఆరోపించారు. హైర్ అండ్ ఫైర్ విధానం పేరుతో ఉద్యోగ భద్రతను నాశనం చేయడం, పని గంటలు పెంచడం, యూనియన్ హక్కులను కట్టడి చేయడం, ఇవన్నీ కార్మికులను బానిసలుగా మార్చే కుట్రలో భాగమని అని మండిపడ్డారు. సింగరేణి వంటి సంస్థల్లో ఈ కోడ్స్ అమలు చేస్తే, కార్మికుల జీవితం అంధకారంలోకి నెట్టబడుతుంది. ఇది కేవలం చట్టాల మార్పు కాదు -- కార్మిక వర్గం హక్కుల హరణ అని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నూతనంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, లేకపోతే దేశవ్యాప్తంగా కార్మిక ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాసిపేట -2వ గని గుర్తింపు సంఘం పిట్ సెక్రెటరీ గొల్ల. శ్రీనివాస్, సీటు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ అల్లి రాజేందర్, టిబిజికెఎస్ పిట్ సెక్రెటరీ కారుకూరి తిరుపతి ,జేఏసీ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి ఎన్నికల్లో అవంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలపై అదనపు కలెక్టర్ పర్యవేక్షణ





మందమర్రి, ఏప్రిల్ 1 : (మనం న్యూస్ ) బుధవారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయశీ ఎన్నికల వేదికలను స్థానిక ఏసిపి, తహసిల్దార్,మున్సిపల్ కమిషనర్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ పరోక్ష ఎన్నికలను పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించలన్నారు.అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నోటీసులను ఎన్నికైన కౌన్సిలర్లకు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కౌన్సిలర్లకు కూర్చునే ఏర్పాట్లు, సమావేశ మందిరంలో సక్రమంగా అమరికలు, భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఎన్నికల సజావుగా జరిగేలా వేదిక, మైక్ వ్యవస్థ, రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు..అసిస్టెంట్ ఇంజనీర్‌కు ప్రత్యేకంగా సూచనలు ఇస్తూ, ఎన్నికల వేదిక పరిసర ప్రాంతాలలో బారికేడింగ్‌ను సక్రమంగా ఏర్పాటు అనవసర గుంపులు చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించి రాకపోకలు సులభంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసి, ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షించాలని తెలిపారు.చట్టం--శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్థానిక ఏసీపీ, సీఐలు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎటువంటి అనూహ్య పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, పరోక్ష ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏసీపీ, సీఐ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేయిలింగ్ రోడ్డుకి ఇరువైపులా ఏర్పాటు చేయాలి

కొడిమ్యాల. ఏప్రిల్ 01 (మనం న్యూస్) : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో కొడిమ్యాల నుండి నాచుపల్లి వెళ్లే దారిలో చిలక వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రారంభించడం జరిగింది. కానీ బ్రిడ్జి వద్ద అప్రోచ్ రోడ్డు మూలమలుపుకు ఇరువైపుల రెయిలింగ్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వాహనదారులు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న లోయలో పడే ప్రమాదమున్నందున సంబంధిత సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రేయిలింగ్ ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ఆర్ అండ్ బి, ఏఈ అధికారిని లహరి ను వివరణ కోరగా త్వరలోనే రేయిలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.







**నా పేరు మహేందర్ నాకు పాల షాపు ఉంది. రోజు ఇదే రోడ్డు మీదుగా డబ్బు తిమ్మయ్య పల్లె, రాం సాగర్, హిమ్మత్ రావుపేట్, చింతలపల్లె, గ్రామాల్లో షాపులకి పాల పదార్థాలు టూ వీలర్ పై సప్లై చేస్తాను. ఉదయం సమయంలో టూ వీలర్ పై వెళ్లేటప్పుడు ఎదురు ఎదురుగా రెండు పెద్ద వాహనాలు వచ్చినప్పుడు చిన్న వెహికల్స్ రోడ్డు దిగే క్రమంలో రోడ్డు కొన్నిచోట్ల వర్షం నీళ్లకు కోతకుగురై ప్రమాదకరంగా ఉంది. రేయిలింగ్ ఏర్పాటు చేసి ల ప్రమాదాలు నివారించాలని కోరుతున్నాను.**



**నా పేరు జలంధర్ గ్రామం నాచుపల్లి . నాకు కొడిమ్యాలలో ఆన్లైన్ ఇంటర్ నెట్ షాప్ ఉన్నందున కొడిమ్యాలకు రోజు ఉదయం టూ వీలర్ పైన వచ్చి రాత్రి వెళ్తుంటాను.ఈ క్రమంలో ఎదురుగా పెద్ద వాహనాలు వచ్చినప్పుడు వాటి లైటింగ్ పోకస్ కు టు వీలర్ వాహనం అదుపు తప్పి టర్నింగ్ లోయలో పడే అవకాశం ఉంది. అధికారులు రేయిలింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.**

# స్వాములను ఢీకొట్టిన ఆటో

రాయికల్,ఏప్రిల్ 1 (మనం న్యూస్) : రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి హనుమాన్ దీక్ష పరులను వెనుక నుంచి ఆటో ఢీ కొట్టడం తో ఆరుగురికి గాయాలు అయ్యాయని ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖానాపూర్ నుండి కాలినడకన హనుమాన్ దీక్ష స్వాములు కొండగట్టు వెళ్తుండగా,అల్లీపూర్ గ్రామ శివారులో రాజనగర్ గ్రామానికి చెందిన బారతపు మల్లయ్య పాల ఆటో వెనుక నుండి డీకొట్టడం తో ఆరుగురికి గాయాలు అయ్యాయని, వారిని జగిత్యాల ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ తెలిపారు.

# జగిత్యాల టిఎన్జీఓల ఆధ్వర్యంలో టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి ఎన్నికైన మారం జగదీశ్వర్‌కు ఘన సన్మానం



జగిత్యాల ఏప్రిల్ 01 ( మనం ప్రతినిధి ): ఇటీవల టిఎన్జీఓ కేంద్ర సంఘానికి జరిగిన ఎన్నికలలో రెండవ సారి రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ మారం జగదీశ్వర్ ని జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జగిత్యాల టిఎన్జీఓ లు ఘనంగా సన్మానించారు. బుధవారం కరీంనగర్ టిఎన్జీఓ భవన్ లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పక్షాన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ గారిని, కేంద్ర సంఘం సంయుక్త కార్యదర్శి గా ఎన్నికైన రాగి శ్రీనివాస్ మరియు పబ్లిసిటీ కార్యదర్శి గా ఎన్నికైన హార్మిందర్ సింగ్ గార్లను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. టిఎన్జీఓ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రెండవ సారి ఎన్నికైన ముజీబ్ హుస్సేని గారికి మరియు రాష్ట్ర కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ.హమీద్, కేంద్ర సంఘం మాజీ నాయకులు సూద్దాల రాజయ్య గౌడ్, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి.వకీల్, టీఎన్జీవో జిల్లా నాయకులు ఎండి.మహమూద్, సాహెద్ బాబు, రవిచంద్ర, రవీందర్, రాములు, సుగుణాకర్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, సునీత్ కుమార్, వెంకట పవన్, రాజేశం, శ్రీనివాస్, మోహన్, రాంబాబు, విశ్వనాథం, శైలజ, విజయలక్ష్మి, అరుణ, నారాయణ, జావీద్, అక్తర్, తదితరులు పాల్గొన్నారు.

# ఖైరిగుర ఓసి వద్ద సంబురాలు



బెల్లంపల్లి, ఏప్రిల్ 1,(మనం న్యూస్) : వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించిన సందర్భంగా ఖైరిగుర ఓసి వద్ద అధికారులు ఉద్యోగులు బుధవారం సంబురాలు నిర్వహించారు. అధికారులు ఉద్యోగులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జిఎం ఎం విజయ భాస్కర రెడ్డి ఖైరిగుర ఉ పరితల గని అధికారులు, ఉద్యోగులు, అన్నివిభాగాల సేవలను కొనియాడారు. నాణ్యత తో కూడిన బొగ్గును అందిస్తూ లక్ష్యాలను అధిగమించడం గర్వించదగినదని అన్నారు. ఈ కార్యక్రమం లో పిఓ ఎం.నరేందర్, ఏ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. తిరుపతి, ఉపాధ్యక్షులు బయ్యా మొగిలి, పి ఈ వీరన్న, మేనేజర్ జె. శంకర్, పిట్ సెక్రటరీ ఎం. శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు, ఇతర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం వినతి



బెల్లంపల్లి, ఏప్రిల్ 1,(మనం న్యూస్) : బెల్లంపల్లి మున్సిపాలిటీలో మెరుగైన ప్రజా సేవలు అందించేందుకు, పట్టణంలో అత్యవసరంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని పురపాలక పరిపాలన శాఖ ప్రభుత్వ కార్యదర్శి, పురపాలక పరిపాలన కమిషనర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ టీ కె శ్రీదేవి పివికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డ వినోద్ వెంకటస్వామి తో కలిసి, మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ లు వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డ్ అభివృద్ధి కోసం, వైకుంఠధామం అభివృద్ధి కోసం, పట్టణంలోని ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కోసం 11 నూతన సంవత్సర కొనుగోలు చేయడం కోసం, బెల్లంపల్లి మున్సిపాలిటీలోని వార్డులో సిసి రోడ్ మురికి కి కాలువల నిర్మాణం కోసం, ఇద్దరు శానిటేషన్ ఇన్స్పెక్టర్లకు నియమించాలని, పట్టణంలోని పలు ప్రాంతాల్లో పెద్ద డ్రైన్ ఇస్తా అన్న పనుల కోసం చేయాలని వినతిచేశారు.

# రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రినీ కలిసిన బెల్లంపల్లి చైర్పర్సన్

బెల్లంపల్లి, 31,(మనం న్యూస్ ) : బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి రమేష్ లు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ దంపతులకు మంత్రి వివేక్ శుభాకాంక్షలు తెలిపారు.

# నంది అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



జమ్మికుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో మార్చి 29న కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం వివిధ రంగాల్లో సేవ చేసిన వారికి నంది అవార్డులను అందజేశారు. జమ్మికుంట ప్రాంతం నుండి సామాజిక సేవ, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాసేవ రంగంలో టంగుటూరి రాజ్ కుమార్, విద్యా, సేవా రంగంలో చిటికెన వేణు, విద్యా, సేవా రంగంలో గుడిమిల్ల బలరాం, సామాజిక సేవా రంగంలో శ్రీరామోజు మహేంద్ర చారి, ప్రజా సేవా రంగంలో గూడూరి శ్రీనివాస్ రెడ్డి, సామాజిక సేవా రంగంలో రాంపెల్లి జయప్రకాష్ ఉగాది మహానంది జాతీయ పురస్కారం ప్రతిష్టాత్మక అవార్డులను ప్రదానం చేశారు. బతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డు గ్రహీత డా. రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, సహజనటి రాధిక, బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్ కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షుడు పోలోజ్ రాజ్ కుమార్ చేతుల మీదుగా ఈ అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలను శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వివిధ రంగాల్లో సేవ చేసినందుకు గుర్తింపు గా వీరిని మహానంది జాతీయపురస్కారము ప్రధానోత్సవం ప్రధానం చేసినందుకు తెలుగు వెలుగు సాహితి వేదికకు వారికి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాసుల కిరణ్ కుమార్, బొజ్జ వేణు, దొడ్డె కిరణ్ కుమార్, సైదాబాద్ ఉపసర్పంచ్ ఉష్క మల్ల తిరుపతి, పాత ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నులో 5-శాతం రాయితీ



జమ్మికుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఆస్తి పన్ను చెల్లింపుదారులను సకాలంలో చెల్లింపులు చేయడానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు ఆస్తి పన్నులు 5 శాతం రాయితీ కల్పించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత సంవత్సరపు ఆస్తి పన్నుపై 01 ఏప్రిల్ 2026 నుండి ఈ నెల చివరి వరకు అమలులోకి వచ్చేలా 5% రాయితీని అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# 4 లెబర్ కోడ్స్ ఉపసంహరించుకునేంత వరకు పోరాడుదాం




పెద్దపల్లి ఏప్రిల్ 01 (మనం న్యూస్): బ్లాక్ డే సందర్భంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల జండాలు,బ్యాడ్జీలతో నిరసన ధర్నా కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కడారి సునీల్,బి అశోక్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయడానికి ఆదేశాలు ఇచ్చిందని,ఈ దుర్మార్గమైన లేబర్ కోడ్స్ ను వెంటనే ఉపసమరించుకోవాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేయమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ ను రద్దు చేయమని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేకసార్లు సమ్మెలు నిర్వహించిన వీటిని పెడల చెవిని పెట్టి నిరంకుశంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుకు ఆదేశాలు చేసింది.వెంటనే 4 లెబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, సహాయ కార్యదర్శులు సీపెల్లి రవీందర్, జి జ్యోతి,తాండ్ర అంజాయ, ఏ ఐ టి యు సి నాయకులు పూసల రమేష్,పేర్క రాయమల్లు, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్, ఐ ఎఫ్ టి యు నాయకులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివరామకృష్ణ,యాకుబ్,నాయకులు సాగర్ ,నరేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మించాలని వినతి



ఓదెల ఏప్రిల్ 1,(మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని హరిపురం గ్రామ సమీపంలో గల రైల్వే అండర్ బ్రిడ్జ్ (ఎల్ సి నెంబర్ 33/ఈ) సమస్యల పరిష్కారం కోరుతూ...హరిపురం గ్రామ సర్పంచ్ గ్యారవేని విజయ నాగరాజు యాదవ్ సౌత్ సెంట్రల్ రైల్వే ఏడిఈఎన్ వినతి పత్రం అందజేశారు. ఈ ధర్ ఈ సందర్భంగా సర్పంచ్ విజయ నాగరాజు యాదవ్ మాట్లాడుతూ హరిపురం గ్రామ సమీపంలో గల సౌత్ సెంట్రల్ రైల్వే విభాగం పరిధిలో ఉన్న రైల్వే క్రాసింగ్ ఎల్ జి నెంబర్ 33/ఈ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జ్ పనులు పూర్తికాక ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని, అండర్ బ్రిడ్జ్ ఉన్నచోట ఓవర్ బ్రిడ్జి నిర్మించే ప్రజల ఇబ్బందులు తీర్చాలని కోరినట్లు తెలిపారు.ఈ అండర్ బ్రిడ్జ్ నిర్మాణం 2020 సంవత్సరం నుండి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాలేదు. ఈ ప్రాంతంలో తుమ్మల కుంట,రాళ్ల కుంట, సూరం కుంట అనే మూడు చెరువులు ఉండటంతో అక్కడ నీరు నిల్వ ఉండడంతోపాటు వరద దాటికి నిర్మించిన అండర్ బ్రిడ్జి పూర్తిగా కూలిపోయింది.దీనివల్ల అండర్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు ప్రయాణానికి అనుకూలంగా లేక ప్రజలు,రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ మార్గాన్ని సుమారు 10 గ్రామాల ప్రజలు ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా సుమారు 400 ఎకరాల వ్యవసాయ భూములకు వెళ్లడానికి,ఓదెల మండల కేంద్రానికి,సమ్మక్క సారలమ్మ జాతరకు,వడ్ల కొనుగోలు కేంద్రం (ఐకెపి)కి, గ్రామ శ్మశాన వాటిక వెళ్లేందుకు ఈ మార్గం అత్యంత ముఖ్యమైనదన్నారు.33/ఈ రైల్వే క్రాసింగ్ వద్ద నిర్మాణంలో ఉన్న అండర్ బ్రిడ్జ్ కాకుండా ఫ్లై ఓవర్ మంజూరు చేయాలని,33/ఈ గేటును ఉండేలా చూడాలని.ఇంతకు ముందు ఓదెల కు వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్ యధావిధిగా నిర్మించి ప్రజలకు,వాహనదారులకు సౌకర్యంలోకి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాటూరి మహేందర్,వార్డు సభ్యులు బేరం రాజయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ ముప్పు రాకేష్,తుమ్మల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందితో వెట్టిచాకిరీ?

## ఓత్కులపల్లి సర్పంచ్ తీరుపై గ్రామస్తుల ఆగ్రహం

**సీసీ రోడ్ల పనులకు దుర్వినియోగం**

**జీపి ట్రాక్టర్, ట్యాంకర్ వినియోగంపై ప్రశ్నలు**

**పారిశుధ్యాన్ని పక్కనపెట్టి పనుల మళ్లింపు?**

**నిధుల దుర్వినియోగంపై అనుమానాలు**

చెన్నూరు ఏప్రిల్ 01 (మనం న్యూస్): గ్రామాభివృద్ధి పేరుతో పంచాయతీ వనరుల వినియోగం.. ఇప్పుడు వివాదాల వలలో చిక్కుకున్నదా? చెన్నూర్ మండలం ఓత్కులపల్లి గ్రామ పంచాయతీలో అధికారపార్టీకి చెందిన సర్పంచ్ వ్యవహారశైలి పై గ్రామస్తుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ సిబ్బందితో వెట్టిచాకిరీ చేయిస్తూ, ట్రాక్టర్, ట్యాంకర్‌ను వ్యక్తిగతంగా వినియోగిస్తున్నారన్న దృశ్యాలు గ్రామంలో చర్చనీయాంశంగా మారాయి. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనుల కోసం పంచాయతీ సిబ్బందిని విస్తృతంగా వినియోగిస్తూ, ట్రాక్టర్, ట్యాంకర్‌లను నీరు పట్టేందుకు మళ్లిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, మరోవైపు గ్రామంలోని నాళాలు మురుగు నీటితో నిండిపోయి, చెత్తాచెదారం పేరుకుపోతున్నప్పటికీ పారిశుధ్య పనులు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేని సమయంలో ఈ పనులు జరగడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. గ్రామ అవసరాలకంటే ప్రత్యేక పనులకు ప్రాధాన్యత ఇవ్వడం వెనుక ఉద్దేశ్యం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సీసీ రోడ్లకు నీరు పట్టేందుకు వినియోగిస్తున్న ట్రాక్టర్ కు అయ్యే ఇంధన వ్యయం పంచాయతీ ఖాతాలపై మోపే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ వనరులు ప్రజల కోసం వినియోగించాల్సిన సమయంలో, అవి వ్యక్తిగత అవసరాల కోసం మళ్లించబడుతున్నాయా? అన్న సందేహాలు మరింత బలపడుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి ఎల్లవేళల సహాయ సహకారాలు అందజేస్తాను భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు



కోరుట్ల ఏప్రిల్ 1 (మనం న్యూస్) : కోరుట్ల పట్టణం ఆరవ వార్డులో అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఏప్రిల్ 5వ తేదీన జరగనున్న నేపథ్యంలో ఇట్టి జాతరకు ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని, ఉంటానని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ స్పష్టం చేశారు. శ్రీ మల్లికార్జున స్వామి జాతర అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ యాచమనేని అనూప్ రావు ఒక క్వింటాల్ బియ్యం అందజేసి వార్డు ప్రజలకు, యకీన్పూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు భరోసాగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్వామివారి జాతర మహోత్సవంలో మీ వంతుగా ధన రూపేన వస్తువు పైన ఏదైనా సమర్పించాలనుకునే దాతలు నేరుగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను సంప్రదించాలని ఇట్టి జాతర మహోత్సవానికి కోరుట్ల నియోజకవర్గంలో పాటు జగిత్యాల జిల్లా లోని పలు గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు ఇట్టి మల్లికార్జున స్వామి జాతరకు హాజరై స్వామివారి కృపా కటాక్షాలు పొందాలని పిలుపునిచ్చారు.

# విధుల్లో అలసత్వం.. చర్యలు ఖాయం

**కోటపల్లిలోని గ్రామాల్లో డీపీఓ సడన్ ఇన్ స్పెక్షన్**

**పారిశుధ్య లోపాలపై కార్యదర్శికి హెచ్చరిక**

**రికార్డుల గందరగోళంపై ఆగ్రహం**

**ప్రగతి ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం?**

**గ్రామ సభల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు**

కోటపల్లి ఏప్రిల్ 01 (మనం న్యూస్): విధుల్లో నిర్లక్ష్యం సహించేది లేదు.. పనితీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు అంటూ మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) వెంకటేశ్వర రావు స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలోని అన్నారం, వెలమపల్లి, లక్ష్మీపూర్, బబ్బరచెల్క, పారుపల్లి గ్రామాల్లో ఆయన ఆకస్మిక పర్యటన నిర్వహించి గ్రామ పంచాయతీల పనితీరును సమీక్షించారు. అన్నారం గ్రామంలో పారిశుధ్య నిర్వహణ దారుణంగా ఉండటం డీపీఓ ఆగ్రహానికి కారణమైంది. గ్రామ పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోవడం, శుభ్రత లోపించడం ఆయనను తీవ్రంగా కలిచివేసింది. ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఇక రికార్డుల నిర్వహణలోనూ తీవ్ర లోపాలు బయటపడినట్లు ఆయన తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో పత్రాల నిర్వహణ గందరగోళంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పరిపాలనలో క్రమబద్ధత లేకపోతే చర్యలు అనివార్యమని హెచ్చరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీపీఓ స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి కేవలం కాగితాలపైనే కాకుండా, భూమిపై కనిపించాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, గురువారం నిర్వహించాల్సిన గ్రామ సభలపై ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీఓ అక్తర్ మోహియోద్దీన్‌కు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా సమావేశాలు నిర్వహించాలని, ప్రతి అంశాన్ని స్పష్టంగా ప్రజల ముందుంచాలని సూచించారు. డీపీఓ పర్యటనతో గ్రామ పంచాయతీ సిబ్బందిలో అప్రమత్తత పెరిగినట్లు సమాచారం.



# ఆలయ ఆవరణలో పడకేసిన పారిశుధ్యం

ఇల్లందకుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): అపర అయోధ్యగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ శ్రీ సీతారాములను దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన తినుబండారుల, ఆట బొమ్మల దుకాణాల సమీపములలో పారిశుధ్యం ఎక్కడికక్కడే పేరుకు పోతుంది. పారిశుధ్య చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని జాతరకు వచ్చిన భక్తులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ ఆవరణలో పారిశుధ్య చర్యలు ఎప్పటికప్పుడు చేపడుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగుదృష్టి సారించాలని కోరుతున్నారు.





# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**– లబ్ధిదారులకు అండగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 01 (మనం న్యూస్) : ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజల పాలిట సంజీవనిలా మారుతోందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 9,11,500/- (తొమ్మిది లక్షల పదకొండు వేల ఐదు వందల రూపాయలు) విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలి

వేములవాడ,ఏప్రిల్ 01( మనం న్యూస్): జర్నలిస్టులు తమ హక్కులను సాధించుకునేందుకు ఐక్యంగా పోరాటాలు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవ స్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. బుధవారం సిరిసిల్ల జిల్లా వేములవాడలోని మున్నూరుకాపు భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ వేములవాడ నియోజకవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా జర్నలిస్టులకు కనీసం అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విరోచిత పాత్ర పోషించిన జర్నలిస్టులను గత ప్రభుత్వం విస్మరించిందని, ఈ ప్రభుత్వం కూడా రెండేళ్లుగా సమస్యలు పరిష్కరించకుండా తీవ్ర వివక్ష చూపుతుందని అన్నారు. పాలకుల నిర్లక్ష్య వైఖరి పట్ల రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జర్నలిస్టులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇండ్లు ఇండ్లస్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్ వంటి డిమాండ్ల సాధనకై జర్నలిస్టులు పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కుడితాడు బాపురావు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. జిల్లాలో ఫెడరేషన్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పెరుక రవి అధ్యక్షత వహించగా, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, వేములవాడ కన్వీనర్ బిక్షపతి, కొప్పుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





**వేములవాడ కమిటీ ఎన్నిక**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్ష పదవికి కొప్పుల ప్రసాద్, బొప్ప బిక్షపతి పోటీ పడగా జరిగిన రహస్య బ్యాలెట్ ఓటింగ్ లో అధ్యక్షునిగా బొప్ప బిక్షపతి (ప్రజా జ్యోతి) గెలుపొందారు. కార్యదర్శిగా గొల్లపల్లి వేణు (ఇంద్రప్రభ), ఉపాధ్యక్షులుగా కవ్వాల సురేందర్, కోశాధికారిగా సాహెద్ పాషా, జాయింట్ సెక్రెటరీలుగా ఏం సంజీవ్, చింతల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా నడిగట్ల మధు, చక్రహరి దేవేందర్ రాజ, నడికట్ల బిక్షపతి, బోడ్ల భరత్ బాబు, కొమురవెల్లి మునిష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకులను, ఎన్నికైన వేములవాడ కమిటీ నాయకులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# బీఫ్ విక్రయదారులను అడ్డుకున్న ఆంజనేయ స్వామి భక్తులు



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 01(మనం న్యూస్): ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో బీఫ్ అమ్మకాల నేపథ్యంలో బుధవారం ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలో బీఫ్ విక్రయించేందుకు వచ్చిన వ్యక్తులను స్థానిక ఆంజనేయ స్వామి భక్తులు అడ్డుకున్నారు. గ్రామ పరిసరాల్లో ఇటువంటి విక్రయాలు చేపట్టడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. దీంతో గ్రామంలో స్వల్ప ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. బీఫ్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు పోలీసులను డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోని సౌకర్యాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 01 (మనం న్యూస్): విద్యాశాఖ ఆదేశాల మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రాథమిక పాఠశాల 4వ, 5వ తరగతి విద్యార్థులు సందర్శించారు. ఉన్నత పాఠశాలలోని విద్యా విధానం, అక్కడ అందుబాటులో ఉన్న వసతులపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ సందర్శన ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలోని యోగా, కరాటే శిక్షణ తరగతులను, గ్రంథాలయాన్ని, సైన్స్ మరియు కంప్యూటర్ ల్యాబ్‌లను ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మీసేవ నూతన ఛార్జీలు

**– ప్రభుత్వ నిర్ణయంపై మీసేవ నిర్వాహకుల హర్షం**

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 01 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ 1వ తేదీ (బుధవారం) నుండి మీసేవ కేంద్రాలలో నూతన సేవా రుసుములు అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మండల మీసేవ నిర్వాహకులు వినియోగదారులకు పలు సూచనలు చేశారు. గత కొన్నేళు ్లగా ఎలాంటి మార్పులు లేని మీసేవ ఛార్జీలను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. పెరిగిన ఛార్జీల పట్ల వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని, గతంలో తక్కువ ఛార్జీలు ఉండేవని వాదించకుండా, మారిన రుసుములను చెల్లించి తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

**నిర్వాహకుల స్పందన:**

"ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఛార్జీల పెంపును చేపట్టి, మీసేవ నిర్వాహకుల కుటుంబాలకు ఊరట కలిగించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు. వినియోగదారులు కూడా ఈ మార్పును గమనించి తగిన రుసుము చెల్లించి సేవలు పొందాలి" అని ఇబ్రహీంపట్నం మండల మీసేవ నిర్వాహకులు కోరారు.